తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

14 మార్చి 2025

సంపుటి : 258

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## 15 నుంచి ఒంటిపూట బడులు

- ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే

**హైదరాబాద్,తరంగాలు**

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది.

-మిగతా 2 లో



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రైతులు ఆనందంగా ఉండేలా పథకాల అమలు
- సీతారామ ప్రాజెక్టుతో 3లక్షల ఎకరాలకు సాగునీరు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**ఖమ్మం,తరంగాలు**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా

-మిగతా 2 లో



## తెలంగాణ లో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎట్టకేలకు చట్టసభలోకి దాసోజు శ్రవణ్

**హైదరాబాద్,తరంగాలు**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్‌నాయక్, భారాస నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి


-మిగతా 2 లో

# డీలిమిటేషన్‌తో దక్షిణాదికి అన్యాయం

### 22 న జెఏసీ సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం

- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సీఎం రేవంత్






**న్యూఢిల్లీ,తరంగాలు**

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు.

-మిగతా 2 లో



## ఉద్దేశ్యపూర్వకంగానే సస్పెండ్

- మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ ఆరోపణ

**హైదరాబాద్,తరంగాలు**

జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల

-మిగతా 2 లో


## కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం

- ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల
- వారు బయటకుపోతే తప్ప రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ

**హైదరాబాద్,తరంగాలు**

పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు

-మిగతా 2 లో






## తెలంగాణలో భారత్ సమ్మిట్'

- ఓబామా లాంటి ప్రముఖుల హాజరు
- 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,తరంగాలు**

తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని..

-మిగతా 2 లో

# జగదీశ్ రెడ్డి పై వేటు



- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు
- సమావేవాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

**హైదరాబాద్,తరంగాలు**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్

-మిగతా 2 లో



RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# డీలిమిటేషన్ తో దక్షిణాదికి అన్యాయం

(మొదటి తరువాయి)

ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి తరువాయి)

అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా బేతుపల్లి, లంకాసాగర్ ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు చేరనున్నాయి. అలాగే, శ్రీరామ చంద్రుని కృపతో కొద్ది నెలల్లోనే గోదావరి జలాలను సాగు కోసం వినియోగించగలమని తెలిపారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య కోసం పిల్లలు స్కూల్స్‌కు సులభంగా వెళ్లగలిగే పరిస్థితి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'పంటలు లాభసాటిగా ఉండేలా హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలి. హార్టికల్చర్ చేయలేని స్థితిలో ఉంటే వరి పండించండి' అని సూచించారు. ఫామాయిల్ ధర గతంలో రూ.1200గా ఉండేదని, ప్రస్తుతం అది రూ.20,800కి పెరిగిందని తెలిపారు. అలాగే, ఉగాది నాటికి ఖమ్మం జిల్లాలోని కల్లూరు గూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. ఖమ్మం నుంచి రాజమండ్రికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగస్టు 15నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. 'నా మొట్ట మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి అభివృద్ధిలో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

# కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం

(మొదటి తరువాయి)

పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# జగదీశ్ రెడ్డి పై వేటు

(మొదటి తరువాయి)

అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వక పోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

# 15 నుంచి ఒంటిపూట బడులు

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

# తెలంగాణ లో ఐదు ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

(మొదటి తరువాయి)

సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. దాసోజు శ్రవణ్ ఎట్టకేలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం దక్కించుకున్నారు. గతంలో గవర్నర్ కోటాలో దాఓజును నామినేట్ చేసినా ఆనాటి గవర్నర్ తమిళసై తిరస్కరించడంతో ఆయన అవకాశం కోల్పోయారు.

# ఉద్దేశ్యపూర్వకంగానే సస్పెండ్

(మొదటి తరువాయి)

జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టించుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లాడించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

(మొదటి తరువాయి)




ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు. పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ళ లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్ హాస్యాస్పదం

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట ప్రతినిధి,13మార్చి,తరంగాలు:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై కామెంట్స్ చేయడం హాస్యాస్పదమని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.గురువారం నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.అందులో ఎర్రబెల్లి దయాకర్ రావు మీరు ఐదు సంవత్సరాలు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు, అప్పుడు మీరు గ్రామ పంచాయతీలకు అందులో అప్పుడున్న సర్పంచులకు సకాలంలో బిల్లులు చెల్లించక పోయే సరికి అప్పటి సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,ఎంపీపీలు బంగారం కుదువపెట్టి వడ్డీ వ్యాపారస్తుల వద్ద నుండి అధిక వడ్డీలకు అప్పులు చేసి వారు పనులు చేశారని వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోయే సరికి బంగారం విడిపించలేని పరిస్థితి,వడ్డీలు కట్టలేక అసలు మిత్తి కలిపి భారంగా మారి సదర్ సర్పంచులు ఎవరైతే ఉన్నారో వారు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.అప్పటి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి దాపురించడానికి కారకులు బిఆర్ఎస్ పార్టీ కాదా అని దయాకర్ రావును ప్రశ్నించారు.వారి ఉసురు మీ నాయకుడు కేసీఆర్ కు,మీకు తగులుతుందని, వారి ఉసురు పోసుకుంది మీరు కాదా...? ఇప్పుడు మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.కనీసం గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయిన వాటికి ప్రోత్సాహకంగా ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ 25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి 25 పైసలు ఇచ్చిన పాపానపోలేదని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో అప్పటి సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన బిల్లులేవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 691 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని కేసిఆర్ ప్రభుత్వంలో కార్మికులు రెండు నెలలు నిరాహార దీక్షలు చేసినా కనికరించలేదు మీరు (దయాకర్ రావు),మీ కేసిఆర్.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ ఏ ఉద్యోగికి అయిన ప్రతి నెల1నుండి 5 వ తేదీ లోగా వేతనాలు ఇస్తున్నారు, 2014 లో రాష్ట్రం ఏర్పడినపుడు 16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉంటే కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 7 లక్షల కోట్లు అప్పులు చేసిపోతే,రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి నెల 7 వేల కోట్ల వడ్డీలు కడుతూ క్రమ పద్ధతిలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.నేడు బడ్జెట్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం 6000 వేల కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని, 55 ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు 11 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.అంటే రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో సుపరిపాలనను అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనుగడ కోసం మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తుడుచుక పెట్టుకపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

# అజంజాహి మిల్ కార్మిక భవనం కూల్చివేత పై విచారణ ప్రారంభించిన జాతీయ ఎస్సీ కమిషన్



**వరంగల్ ప్రతినిధి,13మార్చి,తరంగాలు:** అజంజాహి మిల్ కార్మిక భవన కబ్జాపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశానుసారం వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం విచారణ మొదలైంది. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ వడ్డేపల్లి రామచందర్ వరంగల్ నగరంలో పర్యటించిన సమయంలో బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే.స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ విచారణ చేయాలంటూ కలెక్టర్ ను ఆదేశించిన నేపథ్యంలో వరంగల్ తహసిల్దార్ ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది.విచారణకు వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్,అజంజాహి కార్మిక నాయకులు తహసిల్దార్ ఎదుట హాజరై కార్మిక భవనానికి సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించారు.అనేకమంది దళిత కార్మికులు, కార్మిక భవన పరిరక్షణ సమితి నాయకులంతా కలిసి వరంగల్ తహసిల్దార్ అడిగిన సమాచారంతో పాటు కార్మిక భవనం యొక్క ఆధారాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత కార్మికులు వారికి జరిగిన అన్యాయాన్ని వివరించి తమకు తగిన న్యాయం చేయాలని వరంగల్ తహసిల్దార్ ద్వారా జాతీయ ఎస్సీ కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు కార్మికుల సమావేశాలు సభలకు వేదికైన అజంజాహి కార్మిక భవనాన్ని తప్పుడు పత్రాలతో కబ్జా చేసి భవనాన్ని కూల్చడాన్ని ఖండించారు.తప్పుడు పత్రాలతో కబ్జా చేసిన నరేష్ రెడ్డి భవనాన్ని కూల్చిన నమఃశివాయ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో ఐఎఫ్టియు వరంగల్ జిల్లా కన్వీనర్ గంగుల దయాకర్,కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ కొనతం కృష్ణ,చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మణ్, అజంజాహి మిల్ కార్మికుడు కన్వీనర్ అకెనా వెంకటేశ్వర్లు,బీజేపీ నేత సముద్రాల పరమేశ్వర్,బాకం హరిశంకర్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్, బదిలీ కార్మిక సంఘం యూనియన్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యశోద,బాస్కుల హరినారాయణ, గుత్తికొండ రవి,పల్లకొండ సుధాకర్,కొంపెల్లి ప్రవీణ్, ఆరోగ్యం,కొమ్ముల సందీప్,కంచర్ల విజయ్,తగరం బాబు,నలిగంటి నర్సింగం,జిలకర వీరస్వామి, దళిత,కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

**-16 మందికి 16మంది విద్యార్థుల ఉత్తీర్ణత**

**వర్ధన్నపేట ప్రతినిధి,13మార్చి,తరంగాలు:** ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించారు కాకతీయ స్కూల్ విద్యార్థులు. ఇటీవల జరిగిన 5 వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల్లో 16 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఘనత సాధించటానికి ఉపాధ్యాయుల కృషి చాలా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అన్ని విధాల సహకరించారని తెలిపారు.గతంలో కూడా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కాకతీయ స్కూల్ కి దక్కుతుందని తెలిపారు.



# ఖబర్దార్ నన్నపనేని... నోరు అదుపులో పెట్టుకో

**-నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు**

**-నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం**

**-టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి,13మార్చి, తరంగాలు:** నన్నపునేని నరేందర్ నోరు అదుపులో పెట్టుకో.. ఖబర్దార్ అంటూ టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి రథసారథిగా కాంగ్రెస్ పార్టీకి ఆణిముత్యంలా వెలుగొందుతున్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నన్నపనేని నరేందర్ కు లేదని,నన్నపనేని నరేందర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. నన్నపనేని నరేందర్ స్థాయి కార్పొరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అన్న విషయం గ్రహించాలని ఎద్దేవా చేశారు.ఫామ్ హౌస్ అధినేత కేసీఆర్ కు బానిసలాగా ఉంటూ ఎదిగిన నన్నపనేని నరేందర్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని,నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అనుభవం అంత కాదు నీ రాజకీయ జీవితం అనేది గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదని లేదంటే మరోసారి నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే జిల్లా ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని వెంకట రమేష్ గౌడ్ అన్నారు.

# ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వాడలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు.

**ఖమ్మంపోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ మార్చి 13(తరంగాలు) ఖమ్మం :** హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని..రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన,వాహనాలపై గుంపులు.. గుంపులుగా తిరుగుతూ..పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం,వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన,గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు.అదేవిధంగా హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్,మున్నేరు,రిజర్వాయర్ల వద్ద పోలీస్ బందోబస్తు,పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.మద్యం దుకాణాలు,బార్లు బంద్ హెూలీ పండుగ సందర్భంగా ఈనెల 14 న (శుక్రవారం) మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారు.కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు,వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు.నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గణపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా హెూలీ వేడుకలు



**గణపురం,మార్చి13 తరంగాలు:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సాంప్రదాయ రంగులతో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం చిన్నారులతో కలిసి హెూలి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి గౌడ్ హెూలీ విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నేడు శుక్రవారం జరిగే హెూలీ వేడుకల్లో సాంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని విషపూరితమైన కెమికల్స్ వాడడం వల్ల నష్టం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కే.కుమారస్వామి ,జిదేవేంద్ర ,కే.జలెందర్, ఎం.శ్రీధర్,డి చంద్రమౌళి, జి స్వర్ణలత, జి.అనుష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రసాయనాలు లేని సహజ రంగులతో హోలీ జరుపుకోవాలి




**-అంగన్వాడీ పిల్లలతో హోలీ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం**
**-కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి**

**ఎల్కతుర్తి,13మార్చి,తరంగాలు:** ప్రతి ఒక్కరూ రసాయనాలు లేని సహజ హెర్బల్ రంగులతో హోలీ ఆడుకోవాలని,గుడ్లను విసరడం, ఇతర ద్రవాలు విసరడం చేయవద్దని, రసాయనాలు కలిగిన రంగులు ఉపయోగిస్తే చర్మ వ్యాధులు వస్తాయని ఒక్కొక్కసారి రంగులు కళ్లలోపడి కళ్లు పోయే ప్రమాదం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే పండుగ సంబరంగా ఉంటుందని,అందరూ ఆరోగ్య కరమైన పండుగ జరుపుకోవాలని,అందరికి డాక్టర్ అనితా రెడ్డి హోళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు హోలీ వేడుకల్లో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు,సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మెంబర్,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్, పిల్లలు,తల్లులు,సిబ్బందితో కలిసి రసాయనాలు లేని సహజ రంగులతో ఒకరికొకరు రంగులు పూసుకొని ,హోళి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ హోళి పండుగ పిల్లలకు ఎంతో ఇష్టమని,కుల,మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని ఇలా అంగన్వాడీ సెంటర్ చిన్నారుల తో జరుపుకోవడం సంతోషంగా ఉందని, అంగన్వాడీ సెంటర్ లో పిల్లలకు అన్ని పండుగల గురించి తెలియజేస్తూ చక్కగా అన్ని అర్థం అయ్యేలా పండుగ ప్రాముఖ్యత చెబుతూ నేర్పుతున్న టీచర్ విజయ ,సిబ్బందిని, అభినందించారు.అనంతరం అంగన్వాడీ సెంటర్ పని తీరు,పిల్లలకు పెడుతున్న భోజన వివరాలు, సెంటర్ లో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలు, నేర్పిస్తున్న బోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెల్పర్ అనిత, సిబ్బంది,అంగన్వాడీ సెంటర్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మార్చి 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలి

**-విద్యాశాఖ నిబంధనలు పాటించని యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలి**
**-తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం(టి పి టిఎఫ్)ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పురామారావు డిమాండ్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 13(తరంగాలు) ఖమ్మం :** మార్చి నెల 15వ తారీకు నుండి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్ లో ఒంటిపూట బడులు క్రమం తప్పకుండా నడపాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకోప్పు రామారావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ప్రతి ప్రైవేటు స్కూల్ కచ్చితంగా పాటించాలని,ఈ నెల 15 నుండి ఒంటి పూట బడులు నిర్వహించాలని అన్నారు.విద్యాశాఖ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్స్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు పరచాలని,ఆదిశ గా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.గత సంవత్సరం కంటే,ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉన్న దృష్ట్యా,స్కూల్ విద్యార్థులు ఎండ తీవ్రతలను తట్టుకునే విధంగా ఆయా స్కూల్ ల్లో మంచినీరు ఏర్పాటు,చిన్నపిల్లలకు వడ దెబ్బలు తగలకుండా ఓ ఆర్ ఎస్ ద్రావణం ఏర్పాట్లు యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని వారిని కోరారు.జిల్లాల్లో కొంతమంది విద్యాశాఖ అధికారులు స్కూల్ యాజమాన్యాలతో కుమ్మక్కై పరీక్షల్లో మాస్ కాపీయింగ్ కు సహకరిస్తున్నారని,అట్టి విద్యాశాఖ అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కోటేశ్వరావు,నాగరాజు ఎస్. చౌదరి, సురేష్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు




**వరంగల్ తూర్పు, 13మార్చి,తరంగాలు:** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన,జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ చే కేక్ కట్ చేపించి వృద్ధులు వికలాంగులు బాటసారులకి,ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని,కేక్ పంచారు.ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి, సందీప్,నాగపూరి రమేష్,బబ్లు,సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్,పసునూటి సుమన్ కుమార్,శ్రీనివాస్,రాజు మాజ్,రబ్బానీ,సుకేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ ప్రతినిధి,13 మార్చి, తరంగాలు:** హోళీ పండుగను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు.

## ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

**-గణపురం ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం,మార్చి13 (తరంగాలు):** ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతా వరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగాఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## పల్లెర్ల జడ్పీ హై స్కూల్లో కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్స్ పంపిణీ




**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కేఎచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకి పరీక్ష ప్యాడ్స్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మేడి రామలక్ష్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కన్నబోయిన మహేష్, యూత్ అధ్యక్షులు యాట మల్లికార్జున్,యూత్ ఉపాధ్యక్షులు దండు మల్లేష్, బీఆర్ఎస్వీ గ్రామ శాఖ అధ్యక్షులు దండు శశి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, మరియు యాట ప్రవీణ్ ,మేడి స్వామి మౌర్య, సందీప్, వస్తుపుల హరికిషన్ ,కొమ్ము అజయ్, ఉదయ్ కిరణ్, బొంగు మధు, ఎడ్ల హరికృష్ణ, ఎస్కె జానీ, మంగ క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు యషీల్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు,కార్యకర్తలకు, అభిమానులకు మరియు నా ఆత్మీయ మిత్రులకు, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన టి బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా,సుఖం,దు:ఖం,సంతోషం, విచారం అన్ని కలిసిన రంగులే హోలీ అని,రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోటకు చేర్చే పండుగే ఈ హోలీ అని అన్నారు.అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుకున్నారు.

# అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్.కు ప్రత్యేక అభినందనలు





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి13(తరంగాలు) ఖమ్మం**

మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందించేందుకు అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్.సంస్థను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు.గురువారం జిల్లా కలెక్టర్,కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్.ఐ.ఎన్.ఎల్.సంస్థ అందించిన అంబులెన్స్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కామేపల్లి/కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను సత్వరం అందించేందుకు ఉపయోగపడే విధంగా ఆర్.ఐ.ఎన్.ఎల్.సంస్థ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ క్రింద అంబులెన్స్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు.ఆర్.ఐ.ఎన్.ఎల్.మాధారం డోలమైట్ మైన్ డీజీఎం, ఇంచార్జ్ మైన్స్ బి.యు.వి.ఎన్.రాజు మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), కార్పొరేట్ ఎన్విబిలిటీ ద్వారా సమాజంలోని పేదలకు, వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కళావతి బాయి,ఆర్.ఐ.ఎన్.ఎల్. హెచ్.ఆర్. సీనియర్ మేనేజర్ పి.చిట్టి రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరిపొలాలు ఎండిపోయి రైతన్నల దిగాలు

**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల, తుక్కాపురం, తిమ్మాపురం, సర్వపల్లి గ్రామాల్లో నాటేసిన వరిపొలాలోమూడు భాగాలు ఎండిపోయి ఒక్క భాగం మాత్రమే ఆరుతడిగా పారుతున్నదని ఆయాగ్రామాల రైతుల ఆవేదన వ్యక్తం వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వం అధికారులు ముందు చూపుతో రైతున్నలకు అవగాహన కల్పించినచో ఈ పరిస్థితి వచ్చేసింది కాదని రైతులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. కూరెళ్ల గ్రామానికి చెందిన రైతు ప్రేమ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఒక ఎకరం పదిహేను గుంటలు వరి నాటు ఎండిపోయింది.పొలం పారించటానికి నీళ్లు లేకపోవడంతో అరిగోస తీస్తున్నాము అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు బాధపడుతన్నాను అని ఆ రైతు కన్నీరు కారుస్తున్నారు. ప్రభుత్వ ఎండిన పొలాలకు అధికారులతో సర్వే చేయించి ఎండిపోయిన పంటచేనులకుగాను రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎండిపోయిన రైతన్నలు కోరుతున్నాను.







# హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఎస్సై మాలోత్ సురేష్**

**నర్సింహుల పేట మార్చి13(తరంగాలు):**

ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని నర్సింహులపేట ఎస్ఐ మాలోత్ సురేష్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తామని పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎవరైనా అకతాయిలు వేధిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగాఎస్ఐ హెచ్చరించారు.




# ప్రమాదంలో రాజ్యాంగం సంక్షోభంలో ప్రజాస్వామ్యం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వెంకటేష్ చౌహన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రమాదంలో రాజ్యాంగం సంక్షోభంలో ప్రజాస్వామ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అనంతరం బలరాం నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా బిజెపి పార్టీ విధానాలు ఉన్నాయని,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల మధ్య చిచ్చుపెట్టి ఐక్యతను దెబ్బతీసే కుట్ర బిజెపి, ఆర్ఎస్ఎస్ ద్వారా చేస్తుందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్. ప్రొఫసర్ లక్ష్మీనారాయణ. పిడమర్తి రవి. శ్రీరామ్ నాయక్. మండల భాస్కర్. సలీం పాషా. స్కై బాబా.షేక్ అక్బర్ ఉస్మాన్ భాయ్. డిబిఎఫ్ శంకర్. సయ్యద్ రఫీ. గణేష్ నాయక్. వెంకట్ బంజారా . రవీందర్ నాయక్ . అభేందర్ . వెంకటేష్ నాయక్. చిరంజీవి నాయక్. మధు నాయక్. కొండ్రపల్లి రమేష్. సుధాకర్ నాయక్. నాగేష్ నాయక్ . నరేందర్. సందీప్ నాయక్. తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం మున్సిపాలిటీ కమిషనర్ సుడిగాలి పర్యటన




**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 13(తరంగాలు)**

ఖమ్మం : స్థానిక 57వ డివిజన్లో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ సుడిగాలి పర్యటన చేశారు.ఈ పర్యటనలో భాగంగా కమిషనర్,57వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ముస్తఫా రఫీదా బేగం,57వ డివిజన్ ప్రజలు కలిసి డివిజన్లో ఉన్న పలు సమస్యల మీద కమిషనర్ కు వివరించారు.ఈ సందర్భంగా వారు స్థానిక 57 వ డివిజన్ లో ప్రైమరీ స్కూల్ హై స్కూల్ అంగన్వాడీ స్కూల్ స్కూల్ కి సంబడించించిన డైనింగ్ టేబుల్ చైర్స్ డిజిటల్ బోర్డు డివిజన్ కుసంబందించిన డ్రైనేజి లు సీసీ రోడ్స్ పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాటిపై స్పందించి వెంటెనె అమలు చేస్తాం అని మునిసిపల్ కమీషనర్ తెలిపిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎం డి.ముస్తఫా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ ప్రసాద్ డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్ వైస్ ప్రెసిడెంట్ దేవి సింగ్,రాజా పరుశరామ్ మలేష్, మస్తాన్,మోహన్, రవీందర్,భద్రం, మౌలాలి,యాకుబ్,వజీర్ అలియా, కనకరాజు,డివిజన్ ప్రజల నాయకులు పాల్గున్నారు.

# విద్యుత్ శాఖ ఏఈ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని టీజీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మిట్ట వెంకటేశ్వర్లు గౌడ్ చేతుల మీదుగా అఖండ భూమి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అఖండ భూమి పత్రిక యాదాద్రి జిల్లా స్టాపర్ కొంతం సిద్ధార్థ గౌడ్, మిట్ట వెంకటేష్ గౌడ్ ను శాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఉడత సాగర్, గొలనుకొండ అసిస్టెంట్ లైన్మెన్ దూడల సాయికిరణ్ గౌడ్, పాకాల రాజు, గూడూరు శ్రీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో భూగర్భజలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే టట్టు చేయలేక పోవడం అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం , నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు. ఆలేరు మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది అని అన్నారు. అధికారులు యుద్ధప్రాతిపదికన ఆలేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000/- ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ , మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, శర్బనాపురం శాఖ కార్యదర్శి కారె రాజు,నాయకులు సూదగాని మల్లేష్, అంగడి యాదగిరి, గడ్డమీది యాదగిరి, బుగ్గ ఎర్రయ్య, రైతులు సిద్దులు, రామ నరసయ్య, యాదగిరి, యాదమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయడం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 13,(తరంగాలు):** మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ లేకుండానే తెలంగాణలో విడుదల చేస్తున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలు వాయిదా వేయాలని, వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరసన నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.ఈ దీక్షలకు ఎన్ఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ అధ్యక్షత వహించగా, ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పాల్గొని దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. అంగీకరణ ప్రకారమే తెలంగాణలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, టీచర్ల నియామక ప్రక్రియతో నాడు నష్టానికి గురిచేసి ఇచ్చిన మాటను తప్పి మళ్ళీ నేడు వర్గీకరణ లేకుండానే వివిధ ఉద్యోగ నియామకాలు చేపడుతూ అన్యాయం చేయడం మీకు తగదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గారికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ పరీక్షా ఫలితాలకు కూడ వర్గీకరణ వర్తించేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చైనా ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శాసనసభ సాక్షిగా మాట్లాడిన మాటలకే విలువనివ్వని ముఖ్యమంత్రి, తన సీటును కాపాడుకోవడం కోసం మాలల ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన మాటను తప్పి దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్గా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడని, తనకు రాజకీయ భిక్షా పెట్టిన మాదిగలకి నమ్మక ద్రోహం తలపెడ్డని గుర్తుచేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న తరుణంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తీసుకురావడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని, కావున ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన మోసపూరిత విధానాలను నమ్మించి చేసే ద ద్రోహాన్ని విడనాడకపోతే కాంగ్రెస్కు తగిన విధంగా గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గాదపాక మహేందర్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఇల్లందుల రాంబాబు జిల్లా నాయకులు ఇల్లందుల సంపత్ ఎంఎస్పీ జిల్లా నాయకులు గంగాధరి రవీందర్ ఎంఎస్పీ జిల్లా నాయకులు ఇల్లందుల యాకనాదం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దాట్ల శోభన్ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు ఎడ్ల కొమరయ్య మాదిగ బిజెపి ఎస్సి సెల్ నాయకులు గాదేపాక శ్రీను, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు గాదే కుమార్ మాదిగ, కాశిపాక ప్రమీల, తాటికాయల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఎంకి అర్హులైన లబ్ధిదారుల పరిశీలన

పరిశీలిస్తున్న ఉపాధి హామీ ఏపీఓ బొడిగే రమేష్



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోర్పిరాల గ్రామంలో గురువారం రోజు ఉపాధి హామీ ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్ ఎస్బీఎంకి అర్హులైన లబ్ధిదారులను పరిశీలించారు.వీరివెంటా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఉపాధి హామీ ఎఫ్ఏ కొంతం గోపిరెడ్డి, ఎస్బీఎం లబ్ధిదారులు ఉన్నారు.

## జన్మదినోత్సవం జరుపుకున్న నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం కురుమ



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గురువారం రోజున నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మరియు మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ కన్వీనర్ కానుగంటి శ్రీశైలం కురుమను మాజీ రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు కోరే బిక్షపతి కురుమ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కోరే వెంకటయ్య కురుమ, కోరే బీరప్ప కురుమ, మరియు అల్లుడు మచ్చ సిద్ధిరాజు కురుమ శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానంచేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు





**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి స్థానిక కుమ్మరివాడ నందుగల మొల్లమాంబ విగ్రహం వద్ద 16వ శతాబ్దం కవయిత్రి మొల్లమాంబ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆమె ప్రధానంగా సరళమైన తెలుగును ఉపయోగించింది మరియు చాలా అరుదుగా సంస్కృత పదాలను మాత్రమే ఉపయోగించింది. ఆమె కంటే ముందు రాసిన కవులు తమ రచనలలో సంస్కృత పదాలను స్వేచ్ఛగా ఉపయోగించారు.ఆమె వినయంగా ఉండి, తన పుస్తకంలో రామాయణం రాసిన పూర్వ పండితులకు నివాళులర్పించింది ."రామాయణం చాలాసార్లు వ్రాయబడింది. కాని ఆమె అనేక సంస్కృత, తెలుగు పూర్వకవులను స్తుతించిన విధంగానే సరళమైన భాషలో రాశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్ల భిక్షపతి, పట్నం శ్రీను,సుర్వి శ్రీనివాస్, పాదరాజు ఉమాశంకర్ రావు, వైజయంతి,లక్ష్మీనారాయణ గౌడ్,ఉడుత భాస్కర్,రాళ్లబండి కృష్ణాచారి,తడూరి బాలశంకర్, కొలిచెలిమి మల్లికార్జున్,తాడూరి రాజకుమార్ ,రాకేష్,కొల్లోజు సతీష్,కలకొండ రాము,కనుకుంట్ల రమేష్ ఉషాకిరణ్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్పూర్ లో మోల్లమాంబ జయంతి వేడుకలు



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో గురువారం రోజు గ్రామ స్థానిక తాజామాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్ ప్రజాప్రతి ఆధ్వర్యంలో కవయిత్రి మోల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలతో వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బొమ్మారపు సురేష్ మాట్లాడుతు కవయిత్రి మోల్లమాంబ గొప్ప తనాన్ని వర్ణిస్తూ అలాగే ఈ జయంతి వేడుకను ప్రస్తుత ప్రభుత్వం అధికారికంగా జరపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు బొమ్మారపు కొండల్, పల్లెపాటి రామస్వామి పండుగ కిరణ్, రాంపల్లి అరుణ్ మరియు కుమ్మర సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన అన్నం బ్రహ్మరెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 13,(తరంగాలు):** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలో ఇటివల అన్నం బ్రహ్మరెడ్డి అభిమాని శివరాత్రి ఆంజనేయులు మరణించగా వారి అభిమాని కుటుంబానికి అండగా నిలిచి రూ 5000ఆర్థిక సాయం చేసిన లిఅన్నం బ్రహ్మరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలోవడ్డెర సంఘ పెద్దలు శివరాత్రి కిష్టయ్య, ఓర్సు సోమయ్య,గుర్రం సంబరాజు ఓర్సు కుమార్, శివరాత్రి వెంకటయ్య, శివరాత్రి మల్లయ్య, వెంకన్న, రాజు, నాగరాజు, మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మాచెర్ల మహేందర్ మాజీ వార్డు సభ్యులు గుండెబోయిన సతీష్, నక్క అజయ్, గాదె సంపత్, విద్యాకమిటి చైర్మెన్ వేల్పుల కుమార్, కొత్త వెంకన్న, యువజన నాయకులు కూరపాటి రాజు, కశిరబోయి రాజు, గాదె లక్ష్మణ్, పాక చిరంజీవి, గాదె రాము, మాచెర్ల అనిల్, పాక నరేష్, అన్నెపు సంతోష్, ఉప్పునూతుల నాగరాజు, గుర్రం రాజు, శివరాత్రి కొమురయ్య, తదితరులు పాల్గోని, ఈ లాంటి ఎన్నో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా వారికీ వడ్డెర సంఘ సభ్యులు సంఘ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జీగా యశ్వంత్ కొత్తకుర్మ



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ బుధవారం రిలీస్ చేసిన ప్రకటనలో తుర్కయంజాల్ కి చెందిన కొత్త కుర్మ యశ్వంత్ ని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త కుర్మా యశ్వంత్ మాట్లాడుతూ ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ కృష్ణ అల్లవారు, ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి జీల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నా పై నమ్మకంతో నన్ను యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జీగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తెలంగాణ రాష్టంలో యువత ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ అలాగే ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరేవిధంగా పని చేస్తానని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన ఏర్పడి 14 నెలల్లోనే సుమారుగా 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే నాకు ఈ యొక్క బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు మరియు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి మరొక్కసారి ధన్యవాదములు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్ధంగా పని చేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పొలంబాట



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట మండలం గురువారం రోజు సైదాపురం మాసాయిపేట మల్లాపురం గ్రామాలలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంలో పంటలు ఎండిపోయిన రైతులని పరామర్శించడం జరిగింది. రైతులు 3 ఎకరాలు, 4 ఎకరాలు, 5 ఎకరాలు, చిన్న కారు సన్నకారు రైతులు పండించిన పంటకు బోర్లు పూర్తిగా ఎండిపోయినాయి. స్థానిక ఎమ్మెల్యే చెరువులు నింపకుండా చెరువులు నిమిత్తము వరి వేసుకోమని హామీ ఇచ్చిన సందర్భంగా అందరు కూడా వరి చేనులు చేయడం వలన ఎక్కడి బోర్లు కూడా అక్కడే ఎండిపోవడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చెరువులన్నీ కూడా బీర్ల ఐలయ్య నింపుతామని వాగ్దానం చేసి ఉన్నారు. కాల్ మీ గురువారం రోజు వరకు ఏ చెరువులు నింపకుండా గంధ మల్ల రిజర్వాయర్ చెరువు అలానే ఉన్నది. కరువు భలేతాండం చేస్తున్నది. పశు వులకు మేత లేక అల్లాడుపోయే పరిస్థితి ఏర్పడ్డది. రైతులకు ఎకరానికి 40,000 ఎక్స్ గ్రేసియా చెల్లించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి, సత్యం, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు నర్సింలు, రచ్చ శ్రేనివాస్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు ప్రవీణ్,అచ్చయ్య, చంద్రమోహన్, ప్రవీణ్ రెడ్డి, మంగు నర్సింగ్ రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో కామ దహనం





**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మండల, గ్రామాల్లో గురువారం రాత్రి కామ దహనం చేశారు.నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలోని బస్టాండ్ వద్ద కామ దహనం చేసిన మూడో వార్డు ప్రజలు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీధి రాములు, బింగి నరసింహులు, కొయ్యడ శ్రీనివాస్, మింగి రవి, భేటీ కృష్ణ ,హరి, పుట్ట మల్లేష్ ,బండి నాగయ్య ,మురారి శెట్టి రాజేశ్వర్ ,డాక్టర్ మురారిశెట్టి శేఖర్, కొలుపుల హరినాథ్ ముదిరాజ్ ,పోతు ఎల్లయ్య, ఆలేటి నరసింహ చారి, తదితరులు కామ దహనం చేశారు.

# ఎండిపోయిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య





**-కడియం శ్రీహరి రైతులను పట్టించుకోవడం మానేసి అబద్ధపు ప్రచారాలలో మునిగి ఉన్నాడు**

**-స్టేషన్ ఘనపూర్ లో 7 రిజర్వాయర్ లు ఉన్న పంటలు ఎండిపోవడం అనేది,పాలన చేతకాక పోవడం అనే విషయానికి నిదర్శనం**

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 13,(తరంగాలు):** మండలంలోని రఘునాథ పల్లి గ్రామంలో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఎండిపోయిన పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతుల పరిస్థితిని దగ్గరగా చూసిన ఆయన, ప్రస్తుతం వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజయ్య మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరం భూమి కూడా ఎండలేదు. రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయంతో సాగు సాఫీగా సాగింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. నీటి కొరత, ఎరువుల ధరలు పెరగడం, గిట్టుబాటు ధర లేకపోవడం రైతులను తీవ్రమైన ఆర్థిక సమస్యల్లోకి నెడుతున్నాయి" అని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అవసరమైన మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేసిన ఆయన, తక్షణ చర్యలు తీసుకోవడం లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రరూపం దాల్చుతాయని హెచ్చరించారు. రైతులు దేశానికి వెన్నెముక. వాళ్లు బతికితేనే రాష్ట్రం బాగుంటుంది. ప్రభుత్వం వారి కష్టాలను గుర్తించి తగిన సాయం అందించాలి అని డాక్టర్ రాజయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా రైతులు కూడా తమ గోడును వెల్లబోసుకున్నారు. "వర్షాభావం, తగిన మద్దతు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. గతంలో ఉన్న రైతు బీమా, రాయితీలు ఇప్పుడు లేవు. ప్రభుత్వమే మాకు కాస్త సహాయం చేయాలి" అని వారు వాపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పలు జిల్లాల్లో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని, ప్రభుత్వం ఈ సమస్యను అత్యవసర స్థాయిలో తీసుకుని రైతులకు తగిన సాయం అందించాలని అని అన్నారు.రేవంత్ రెడ్డి 20% కమిషన్ పై ఉన్న దృష్టి రైతులపై లేదు అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నరేష్ గౌడ్, ధనుజయ్, అందుబాటులో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**-మార్చి 26న చలో ఢిల్లీ ధూంధాం కు కదలి రండి**

**-డా:జేర్రిపోతుల పరశురామ్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 13(తరంగాలు) ఖమ్మం:** రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా:బి ఆర్ అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డాక్టర్ జెర్రిపోతుల పరుశురాం పిలుపునిచ్చారు. మార్చి 26న ఢిల్లీలో వందలాది కళాకారులచే"ధూం దాం"నిర్వహిస్తున్నామని ఈ న్యాయమైన డిమాడ్ లక్ష్యాసదానకై సంపూర్ణ మద్దతూ ఇస్తూ యొక్క కార్యక్రమానికి రాజ్యసభ,పార్లమెంటు సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొంటున్నారు. కనుక ప్రజలు ప్రజాస్వమిక వాదులు కవులు కళాకారులు పాల్గొనాలని ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా:జేర్రిపోతుల పరశురామ్ పిలుపు అన్నారు.కరెన్సీ నోట్లపై చలో ఢిల్లీ పోస్టర్ ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరణ చేసి ఈసందర్భంగా డా:జేరిపోతుల పరశు రామ్ మాట్లాడుతూ 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్,రాయల్ కమిషన్,బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది




వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదు ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే విస్మరించడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుంది వారి యొక్క త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చింత సిద్ధి ఉన్న కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగు పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవ,ప్రజాసంఘాల రాష్ట్ర కో ఆర్డినేటర్ పాలకుర్తి కృష్ణ,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్రునాయక్,కంబంపాటి రాజారత్నం,నారపోగు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద వ్యతిరేక పోరాటాలకు సిపిఎం సన్నద్ధం

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పిలుపు**

**కేసముద్రం,మార్చి 13, (తరంగాలు)** గురువారం రోజున కేసముద్రం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం మోడెం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల హాయంలో నూతనంగా ప్రభుత్వ సంస్థలు నిర్మించకపోగా ,ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడి దారులకు అప్పనంగా కట్టబెడుతుందని అన్నారు.పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో తెలంగాణకు రాష్ట్రానికి నిధులు కేటాయింపులో సమితి తల్లి ప్రేమ కనబరుస్తుందని, గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కన్నా ఉపాధి హామీ,విద్యా,వైద్యం ఇతర రంగాలకు కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినా కూడా మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఊసేలేదని అన్నారు.తెలంగాణలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు ఉండి,ఇద్దరు మంత్రులు ఉన్నా తెలంగాణకు నిధులు రాబట్టడంలో వైఫల్యం చెందారని విమర్శించారు.కులాల,మతాల మధ్యలో వైశ్యమ్య భేదాలు సృష్టించకుండా భిన్నత్వంలో ఏకత్వం లాగా అందరినీ సమానంగా చూడాలని అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం




అధికారంలోకి వచ్చి సంవత్సరం నర కావస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కొత్త పథకాలను ముందుకు తెచ్చి తెలంగాణ ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని అన్నారు.తెలంగాణలో అర్హులైన అందరికీ పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పెంచకుండా జాప్యం చేస్తున్నారని ,పింఛన్ల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టబడతారు కల్పించి మిర్చి కింటాకు 25వేల రూపాయలు ఇవ్వాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. దేశంలో మహిళలు, వృద్ధులు పిల్లలపై రోజురోజుకు అగైత్యాలు పెరిగిపోతున్నాయని అలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ విద్యార్థి విద్యార్థులకు ఉపాధి కల్పించే విధంగా చూడాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, మండల కమిటీ సభ్యులు బొబ్బాల యాకుబ్ రెడ్డి,చాగంటి కిషన్ , వేల్పుగొండ సావిత్ర, తాడబోయిన శ్రీశైలం, సోమరపు ఎల్లయ్య ,నీరుటి జలంధర్, కావటి నరసయ్య, పొన్నాల జ్యోతి ,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ,శాఖ సభ్యులు ముద్రకోల శ్రీను,రాజశేఖర్ సభ్యులు జ్యోతి ,కవిత , సుర్ణపు ఉప్పలయ్య , బండి దర్గయ్య,సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండలంలో మహిళా దినోత్సవం సందడి గ్రామ మహిళలకు ఘన సన్మానం



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో మహిళా దినోత్సవాన్ని అట్టహాసంగా జరిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళల కృషిని, వారి భవిష్యత్ అభివృద్ధిని గౌరవించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు కె. మాదవి, అర్చన, జయమ్మ, రేణుక, జ్యోతి, పావని, భాగ్య తదితర మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారందరికీ శాలువాలు అర్పించి, మహిళా సాధికారతపై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్. రమేష్, పురుషోత్తం, రమేష్, ప్రశాంత్ తదితర గ్రామ పెద్దలు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు గ్రామ పంచాయతీ తరపున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మహిళల మధ్య మైత్రిని పెంపొందించడంతో పాటు, సమాన హక్కులు, స్వయం సమృద్ధి లక్ష్యంగా మరింత ముందుకు వెళ్లేందుకు ప్రేరణగా నిలిచింది. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర అమూల్యమని అధికారులు కొనియాడారు.

## తెలంగాణ జాగ్రఫీ రిలీజ్ చేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 13(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ వారి కార్యాలయంలో వారితో విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగ్రఫీ పుస్తకం రిలీజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు టి నరసింహ,ఎం నరేష్, జై అజయ్ కుమార్, సందీప్ గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ వాకర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)** ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందేల మల్లయ్య మాట్లాడుతూ ప్రజలలో పెరిగిన అసహనం, కోపం, ఉద్రేకం, మితిమీరిన ఉన్మాదం నశించి, వివేకవంతమైన సోదర సహభావం కలగాలని దానికి ప్రతీక గా జరుపుకోని కామ దహన కార్యక్రమంతో స్ఫూర్తి పొందాలని ,మన సంస్కృతికి సాంప్రదాయానికి ఇలాంటి పండుగలు చిహన్నమని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు ఆకుల శంబయ్య, నల్లు సుధాకర్ రెడ్డి, బొడ్డుపల్లి ఉపేంద్రం,కళ్లెం వెంకటరెడ్డి, దాసరి ప్రసాద్, సాధు మైపాల్ రెడ్డి, కాపరబోయిన శ్రీనివాస్ , సంజీవరావు, సుంకర వెంకటేశ్వర్లు, పమ్మిరాజు, సుంకరి పరంధామయ్య, మార్కండేయులు, రాజేందర్, మండ విక్రం, జంగం రవి, లక్ష్మయ్య, బండారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకవర్ధని లో ముందస్తు హెూలీ వేడుకలు



కేసముద్రం,మార్చి 13, (తరంగాలు)
మండలంలోని శ్రీ వివేకవర్ధన్ హై స్కూల్లో గురువారం హెూలీ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ రసాయనిక రంగులు వాడకుండా, సహజ సిద్ధంగా లభించే రంగులను వాడాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు షూలు, టైలు,బెల్టుల వితరణ.



కేసముద్రం,మార్చి 13, (తరంగాలు)
ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో గంధం రియాన్ష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన తన తల్లిదండ్రులైన గంధం సతీష్ - సమత లు విద్యార్థులకు షూలు,టైలు మరియు బెల్టుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు విద్యార్థుల సమక్షంలో జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థుల అభివృద్ధి దేశ ప్రగతికి కీలకమని, విద్య ఒక పెట్టుబడని తర్వాతి తరానికి, మన దేశ ప్రగతికి తోడ్పడుతుందని, అలాంటి దేశ అభివృద్ధిలో విద్యార్థులందరూ చదువులో బాగా రాణించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు .పాఠశాల కాంప్లెక్స్ ఇంచార్జ్ హెచ్.ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగించుకొని మంచి క్రమశిక్షణను కలిగి విద్య అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హెచ్.ఎం. నెహ్రూ, సురేష్, ప్రవీణ్,సరళ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ





మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ నేతృత్వంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పట్టణంలోని ఆయుష్ హాస్పిటల్ ను పరిశీలించినప్పుడు ఆసుపత్రిలోని రికార్డులను నిర్వహణ సక్రమముగా చేయాలని రికార్డ్ లను రెండు సంవత్సరాల వరకు భద్రపరచాల్సి ఉంటుందని తెలిపారు. ఆరోగ్య హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను పరిశీలించినప్పుడు రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షోకాజు నోటీసు జారీ చేస్తున్నట్లు, అనంతరం శారద నర్సింగ్ హెూంను తనిఖీ చేశారు. అంతే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్లో నిర్వాహకులు వారు అందించి సేవలకు సంబంధించిన ధరల పట్టికను వాడుక భాషలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను కూడా ప్రదర్శించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, ఎల్డి కంప్యూటర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యాతాలకుంట టన్నెల్ వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి






**-మార్చి చివరి వరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేస్తాం**

**-యాతాలకుంట టన్నెల్ పనుల పురోగతి పరిశీలించిన మంత్రి తుమ్మల**

ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 13(తరంగాలు)
ఖమ్మం : సత్తుపల్లి :
యాతాలకుంట టన్నెల్ పనులు వేగంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.గురువారం మంత్రి,సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా సత్తుపల్లిలోని యాతాలకుంట టన్నెల్ పనులను,ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ లతో కలిసి ట్రాక్టర్ స్వయంగా నడుపుకుంటూ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ...ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లి నియోజకవర్గానికి మంచి పేరు ఉందని అన్నారు.మన ఖమ్మం జిల్లా తలాపున పారుతున్న గోదావరి నదిని వినియోగించుకోవడం వల్ల మన ప్రాంతానికి కరువు శాశ్వతంగా దూరమవుతుందని అన్నారు.గతంలో దుమ్ముగూడెం మొదలు పెట్టినా,వైయస్సార్ హయాంలో రాజీవ్ సాగర్,ఇందిరా సాగర్ ప్రతిపాదన తెచ్చిన,శ్రీరాముని దయతో నేడు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం జరుపుకుంటున్న గోదావరి నీటి కోసమేనని,ఈ ప్రాజెక్టులో పాలుపంచుకునే అవకాశం లభించిందని అన్నారు.గిరిజన ప్రాంతాలకు పూర్తిస్థాయిలో రోడ్డు సౌకర్యం కల్పించామని అన్నారు.రైతులు లాభసాటి పంట పండించుకునే దిశగా అవసరమైన సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు తమ సమస్యల్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకుని రావాలని,పేపర్ లోలో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు స్పందించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రజలు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.రైతు రుణమాఫీ క్రింద ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు చేసిందని,రైతు భరోసా నిధులను మార్చి చివరి నాటికి ఎకరానికి 6000 రూపాయల విడుదల చేస్తామని అన్నారు. పెండింగ్ సన్న రకం ధాన్యం బోనస్ డబ్బు త్వరలో జమ చేస్తామని అన్నారు.జిల్లాలో జాతీయ రహదారి పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని,విజయవాడ జగదల్పూర్ రహదారి పూర్తి చేశామని,కొత్తగూడెం నుంచి హైదరాబాద్ రహదారి పనులు జరుగుతున్నాయని,సూర్యాపేట నుంచి ఖమ్మం వరకు పనులు పూర్తి చేశామని,ఖమ్మం నుంచి దేవరపల్లి రాజమండ్రి పనులు ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని అన్నారు.ప్రస్తుతం తన ప్రథమ కర్తవ్యం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడమేనని మంత్రి అన్నారు.కొత్తగూడెంలోని జూలురుపాడు టన్నెల్,భూ సేకరణ పూర్తి చేసుకుంటే పాలేరుకు నీళు ళ చేరుతాయని అన్నారు.ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి యాతాలకుంట టన్నెల్ పూర్తయితే లంక సాగర్ కు నీళ్లు వెళ్తాయని,సత్తుపల్లి మండలం,వేంసూరు మండలం,అశ్వరావు పేట వైపు మొత్తం మూడు లక్షల ఎకరాల వరకు ఆయకట్టు లభిస్తుందని అన్నారు.యాతాలకుంట పనులు వేగవంతం చేయడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.సంవత్సరం కాలంలో యాతాలకుంట టన్నెల్,సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి అదనపు ఆయకట్టు సాగు అవుతుందని అన్నారు.గోదావరి జలాలు వస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు.భవిష్యత్తులో నీటికి కొరత ఉండని కారణంగా రైతులంతా హార్టికల్చర్ వైపు మారాలని, భవిష్యత్తులో వ్యవసాయానికి మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు.రైతులు లాభసాటి పంటలు పండించాలని మంత్రి తెలిపారు.బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ లో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని,అదే సమయంలో కెనాల్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందజేశామని అన్నారు.మిర్చి పంట ధర లేని కారణంగా రైతులు నష్టపోతుంటే మార్కెట్లో వ్యాపారులతో చర్చించి ధరను 500 రూపాయల వరకు పెంచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఎక్కడ పంట ఎండిపోయే పరిస్థితిలో లేదని అన్నారు.సత్తుపల్లి ట్రంక్ కెనాల్ భూసేకరణ కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతు అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల బలంగా విశ్వసిస్తారని కలెక్టర్ తెలిపారు.రైతు వేదికల ద్వారా ఆధునిక సాగు పద్ధతులు,ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని అన్నారు.గత ఆరు నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో కొత్తగా 5700 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించామని అన్నారు.కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ...గోదావరి నదిపై భారీ లిఫ్ట్,కెనాల్,టన్నెల్స్ నిర్మించి కష్టపడి రైతులకు సాగునీరు ప్రభుత్వం తీసుకొని వస్తుందని,ఈ నీటిని సంప్రదాయ పంటలకు కాకుండా ఆయిల్ పామ్,కూరగాయలు,పండ్లు వంటి లాభసాటి పంటల సాగుకు ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఆయిల్ పామ్ పంటకు భారీగా సబ్సిడీ వస్తుందని అన్నారు.అశ్వారావుపేట దగ్గర ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని,రైతులు రాజులాగా బ్రతుకువచ్చని అన్నారు.గతంలో ప్రజలు రైస్ తక్కువ తినేవారు కాబట్టి ఆరోగ్యంతో జీవించారని అన్నారు.రైతులు చిన్న అడుగు ముందు వేస్తే చాలా లాభాలు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి,జెడ్పి సిఇఓ దిక్షా రైనా,ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాస చారి,ఎస్డిసి రాజేశ్వరి,కల్లూరు ఆర్డీవో రాజేందర్,ప్రజా ప్రతినిధులు,అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగను సురక్షితంగా బాధ్యతతో జరుపుకుందాం

**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**



మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)
హెూలీ పండుగ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు సూచనలు,చర్మానికి మరియు పర్యావరణానికి హానికరం కాని సహజ రంగులను ఉపయోగించండి.ఇతరులపై బలవంతంగా రంగులు వేయకుండా, పరస్పర గౌరవంతో జరుపుకుందాం.మద్యం సేవించి వాహనం నడపకండి ప్రయాణాన్ని సురక్షితంగా ఉంచండి.ప్రజాస్థలాల్లో మర్యాదగా వ్యవహరించి, ప్రశాంతమైన పండుగను జరుపుకుందాం.ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించండి.ఈ హెూలీ ప్రేమ, ఐక్యత, మరియు సంతోషాన్ని విస్తరించేలా జరుపుకుందాం. మహబూబాబాద్ జిల్లా పోలీస్ తరపున హెూలీ శుభాకాంక్షలు.ఈ పండుగ మీ జీవితంలో ఆనందం, ఐక్యత, శాంతి మరియు సమృద్ధిని తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాము.

## మహిళపై అఘాయిత్యం చేసిన ఒకరిని రిమాండ్ కు తరలింపు.



చెన్నారావుపేట మార్చి 13 (తరంగాలు)
చెన్నారావుపేట మండలంలోని పాత ముద్దంపురం గ్రామానికి చెందిన వితంతు మహిళపై అదే గ్రామానికి చెందిన ఓ పత్రికలో విలేకరిగా పనిచేస్తున్న ఆకుల అశోక్ అనే వ్యక్తి బుధవారం రోజున మహిళ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి మహిళను బలాత్కారం చేశాడు. మనస్థాపానికి గురైన మహిళ ఆత్మహత్యయత్నం చేసింది. కుటుంబ సభ్యులు మహిళను నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి లోచేర్పించి చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేశారు. బంధువుల ఫిర్యాదు మేరకు ప్రాథమిక విచారణ చేపట్టిన సీఐ శ్రీనివాస్ ఆకుల అశోక్ పై రేపు కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ కు తరలించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# తొర్రూరు పట్టణ ప్రాంత సమస్యలను పరిష్కరించండి

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

డివిజన్ కేంద్రమైన తొర్రూరు ప్రాంత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ లెఫ్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, ఆర్ అండ్ బి జిల్లా అధికారి భీమ్లు ఆఫీసర్లను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరులో 100 పడకల హాస్పిటల్ మంజూరై సంవత్సరం గడిచిన నేటికీ ఎక్కడ దాని నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం సరికాదని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని వారు కోరారు. తోరూర్ ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు అసంపూర్తిగా అడ్డదిడ్డంగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. రోడ్డు నుంచి డ్రైనేజీ వరకు మధ్యలో సిసి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరు నుండి ఇతర ప్రాంతాలకు తరలించిన ఆర్ అండ్ బి, నీటిపారుదల,సబ్ ట్రెజరీ ఆఫీస్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఫైర్ స్టేషన్ తొర్రూర్ లో పునః ప్రారంభించాలని



అన్నారు. తొర్రూరు పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్ పనులు వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ మంజూరు ఇవ్వాలని వారు కోరారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి, రాష్ట్ర సమితి సభ్యులు తమర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముజంపల్లి వీరన్న, సిపిఎం జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, బొల్లం అశోక్, లతోపాటు చింతకుంట వెంకన్న, పెరుగు కుమార్,ఫైండ్ల యాకయ్య పాలపిందల మల్లయ్యలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందించిన అధికారులు పై సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మా సిల్వర్ జూబ్లీ 25 వ వివాహ వార్షికోత్సవం కార్యక్రమం

**-వివాహ వార్షికోత్సవానికి హాజరైన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు... లయన్ బొడ్డుపల్లి రజిత ఉపేంద్రం.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

మా 25వ పెళ్ళి రోజు (సిల్వర్ జూబ్లీ) సందర్భంగా హైదరాబాదులోని మౌలాలి ఎస్పీ నగర్, చందా బాగ్, జామ్ జామ్ హొటల్ పక్కన గల క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వేడుకకు సుదూర ప్రాంతాల నుండి బస్సులు, రైలు, కారులలో వచ్చి వ్యక్తిగతంగా హాజరై శుభాకాంక్షలు తెలిపి మేము ఇచ్చిన విందు ఆరగించి మమ్ములను దీవించిన ఆత్మీయులు, సోదర సోదరిమణులకు అదే విధంగా కార్యక్రమానికి హాజరు



కాలేక ఫోన్ ద్వారా సోషల్ మీడియా వేదికగా ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్ ట్రా గ్రామ్ స్టేటస్ లలో వివిధ రకాలుగా శుభాకాంక్షలు తెలియజేసిన నా సోదర సమానులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, డాక్టర్లు, ప్రభుత్వ అధికారులు, లాయర్లు, ఇంజనీర్లు, జాతీయ క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, క్రీడాసంఘాలు, సహచర వాకర్స్, సామాజిక ఉద్యమకారులు, కులసంఘ నాయకులు, మా మిత్రులు, శ్రేయోభిలాషులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు, వివిధ పత్రికల ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టు మిత్రులకు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు. లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత.మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు.రి:నెంబర్: 6435/1996.మాజీ జాతీయ సీనియర్ ఖోఖో అథ్లెటిక్ క్రీడాకారుడు.జై పూలే... జై సావిత్రి... జై భీమ్.

# జిల్లావ్యాప్తంగా ఉన్న హెూటల్స్ రెస్టారెంట్ల పై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించాలి

**యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారి కార్యాలయంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ కళావతి కి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ మాట్లాడుతూ...జిల్లాలోని అనేక హెూటల్స్,త్రీ స్టార్,ఫైవ్ స్టార్ రెస్టారెంట్లు అదేవిధంగా బేకరీలు,టిఫిన్ సెంటర్లలో పేద సామాన్య ప్రజలు ఆహారాన్ని తింటూ ఉంటారు కానీ అనేక హెూటల్లో చికెన్లు మటన్లు ఫ్రిడ్జ్ లలో దాచిపెట్టి రెండు మూడు రోజుల వరకు కూడా అలాగే ప్రజలకు పెట్టడం వల్ల ఫుడ్ పాయిజన్ అయి అనేకమంది ప్రజలు విద్యార్థులు



అనారోగ్యాల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు తాత్కాలికంగా మాత్రమే తిరుగుతున్నారని, పూర్తిస్థాయిలో రెస్టారెంట్, దాబాలలో ప్రజలు తినే ఆహారంపై ఎలాంటి పర్యవేక్షణ చేయకపోవడం వల్ల అనేక సంఘటనలు జరుగుతున్నాయని ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఫుడ్ సేఫ్టీ అధికారులు అన్ని హెూటల్ లను రెస్టారెంట్,ప్రైవేట్ హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా ఉండటంవల్ల విద్యార్థులు నాణ్యతలేని భోజనాన్ని తింటూ అనారోగ్యాల పాలవుతూ హాస్పిటల్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి మూకుమ్మడిగా తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు వినతి పత్రం ఇచ్చిన వారిలో టౌన్ సెక్రటరీ రాకేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# నాగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి దేవత ప్రతిష్ట కోసం ఆర్థిక సహాయం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

నాగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మరియూ దేవత ప్రతిష్ట కొరుకు 50,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించిన కిసాన్ పరివార్ సంస్థ అధినేత నానావత్ భూపాల్ నాయక్, సీఈఓడాక్టర్ వివేక్. కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్, సీఈఓ డాక్టర్ వివేక్ ఆదేశానుసారం నిన్న కురవి మండలం, నల్లెల్ల గ్రామనికి వెళ్లి 50,000/- రూపాయలు ఆలయ నిర్మాణానికి మరియు నాగమ్మ తల్లి దేవత ప్రతిష్ట కొరుకు కిసాన్ పరివార్ సంస్థ,కురవి మండల కోఆర్డినేటర్ గుగులోతు శివవర్మ నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పారివార్ డోర్నకల్ మండల కోఆర్డినేటర్ తేజవత్ రంమూర్తి నాయక్,భూక్యా కళ్యాణ్ నాయక్, వెంకటేష్ నాయక్, జవహర్లాల్ నాయక్ తదితరులు.



# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

జాగృతి అధ్యక్షులు ,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భారస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్బిసభ్యులు కవిత మాలోత్.



# గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను సన్మానించిన ఎస్పీ

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ చూపించి 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను జిల్లా పోలీస్ అధికారి శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ అభినందించి ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, క్రమశిక్షణ, కఠిన సాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు.మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వహిస్తూ చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నత ర్యాంక్ సాధించడం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్, పాల్గొన్నారు.

# మార్చి 15వ తారీకు నుంచి ఒంటిపూట బడులు

**ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు క్లాస్ లు**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

ఎండల తీవ్రత నేపథ్యంలో ఈ నెల 15 నుంచి అన్ని బడుల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో సర్కారు స్కూళ్లతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్ ఇతర అన్ని మేనేజ్ మెంట్ల పరిధిలోని బడులు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకే నిర్వహించనున్నారు. లాస్ట్ వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి.

# కొడవటంచ జాతరకి ప్రత్యేక బస్సులు

**గణపురం, మార్చి 13(తరంగాలు):**



కొడవటంచ : రేగొండ మండలం కొడవటంచలో ఈనెల 14, 15, తేదీల్లో కొడవటంచ దేవ స్థానంలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకి పరకాల మరియు భూపాలపల్లి నుంచి ప్రత్యేకంగా బస్సు లు నడిపిస్తున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ .ఇందు తెలిపారు . కొడవటంచ ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి బస్సులు నడిపిస్తామన్నారు. భూపాలపల్లి బస్ స్టేషన్ ఎంక్వయిరీ నెంబర్ :- 7382854256 . ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ కోరారు

# మైలారం పాఠశాల సమీపంలో రోడ్డు ప్రమాదం

**ఎదురెదురుగా ఢీకొన్న రెండు కార్లు తప్పిన ప్రమాదం**



**గణపురం మార్చి 13 (తరంగాలు):**

మండలంలోని మైలారం సమీపంలో గురువారం ఎదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పరకాల వైపు నుండి భూపాలపల్లికి వస్తున్న కారును ,భూపాలపల్లి నుండి పరకాల వెళ్తున్న కారు ఢీకొనడంతో రెండు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తరంగాలు జాతీయ దిన పత్రిక Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# నీళ్ల ఉరి

**(ఇల్లందు గుండె గాయం సీతారామా)**

**విశ్వ సమాజం వ్యవస్థాపకులు.... విశ్వజంపాల..**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**

సింగరేణి కొంగు బంగారం,
బయ్యారం ఉక్కు సింగారం,
గార్ల బైరటీస్, మాదారం డోలామైట్,
మామిడి గుండాల లాటరైట్,
తనువంతా తవ్వినా తరగని గనులు
రకరకాల ఖనిజ నిక్షేపాల రత్న గర్భ ఇల్లందు
అందమైన అడవులు - వరస గుట్టల మణి హారాలు
ప్రజా పోరాట కేంద్రాలు - పండు వెన్నెల పలకరింపులు
తలాపున పారుతున్న గోదావరి - తరలిపోతున్న పాఖాల
అర్ధ శతాబ్దపు కన్నీరు - కలగా మిగిలిన మున్నేరు
మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుగా బయ్యారం పెద్ద చెరువు -
అదొక నెరవేరని నిరంతర ఎన్నికల వాగ్దానం
మాటలు కోటలు దాటుతున్న నేతలు గడప దాటని వైనం
బొగ్గు బావుల బొందల గడ్డలు - నిలువెల్లా గాయాలు
కష్టజీవుల ఖారా?నాలు - నిరాదరణకు నిలయాలు
అభివృద్ధికి నోచుకోని బొగ్గుట్ట ఆదివాసీ పల్లెలు
ఇల్లందు గుండె గాయం సీతారామా ప్రాజెక్ట్
సింగరేణిలో చీము నెత్తురు చచ్చిందా!
నల్ల నేలలో ఎర్ర సూరిళ్ళు ఏమైపోయారు!
ప్రపంచానికి వెలుగు నిచ్చిన బొగ్గుట్ట మసిబారిపోతుంది
సీరులు కురిపించే సింగరేణికి వలపోత తప్పదా!
ఛీధ్రమవుతున్న బొగ్గుట్ట బతుకు చిత్రం మారదా!
నీళ్ల దోపిడీ నిగ్గుదేల్చి
కిరాయి దారుల పరాయి పాలన సహించబోమని
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో
సొంత పాలకుల నీళ్ల దోపిడీ బొగ్గుట్టకు శాపం కానుంది.
ఇల్లందు ఏజెన్సీ ఎడారిగా మారనుంది.
నాడు దుమ్ముగూడెం టైల్ పాండ్ రద్దుకై కొట్లాడి సాధించినోళ్ళం
నేడు సీతారామా నీళ్ల దోపిడీ దొంగల మీద ప్రేమ దేని కోసం?
పంటలు పోతున్నాయి -భూములు కోల్పోపోతున్నాం
తడారుతున్న గొంతులు గుక్కెడు నీళ్ల కోసం తండ్లాడుతున్నాయి.
అమాయక ఆదివాసీ బతుకులు ఆగమవుతున్నాయి.
అయినా ఇల్లందుకు నీళ్లు ఇవ్వారా? నిధులివ్వరా?
కనికరం లేని, కన్నీళ్లు తూడవని మీరా పాలకులు?
ఇల్లందుకు ఎగనామం పెట్టి
సీతారామా నీళ్లను నిధులను
పాలేరుకు తరలించే కుట్రలెందుకు?
పాలేరు టూ సత్తుపల్లి వయా ఖమ్మం
నాగార్జునా సాగర్ ఆయకట్టు రెండో పంటకు
నీళ్లను స్థిరీకరించే కుట్రల మీద కాయిస్సూ దేనికి?
కపట నాయకుల కాళ్లు పట్టనికి చేతులేలా వస్తున్నాయి?
ఖమ్మం గుమ్మంలో కళకళలాడుతున్న కమ్మదనం
జెండా! ఏజెండా! రెపరెపలు ఎందుకో తెలియదా!
బొగ్గు పొరల్లో వెల్లువెత్తిన నాటి చైతన్యం నేడు ఆవిరయ్యిందా !
రోళ్లపాడును రద్దు చేసి సీతారామా ప్రాజెక్టు నీళ్లను తరలిస్తూ
ఇల్లందు గొంతు కోసే సొంత పాలకుల చర్యలను పాతరేద్దాం!
నీళ్ల దొంగల నీల్గుడు కుట్రలను బట్ట బయలు చేద్దాం!
పగలని కుండ, అదే మా నీళ్లు మాకు కావాలి
మా బీళ్లు పచ్చని పంట పొలాలు కావాలి.
బొగ్గుట్ట ఆరిపోని వెలుగు కావాలి.

సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఆదివాసి ప్రజల కాళ్ళు కడగాలి
అధికార ప్రతిపక్ష నాయకుల అజ్ఞానపు ధోరణి వీడాలి.
శావచచ్చిన రాజకీయాలకు స్వస్తి పలకాలి!
సన్యాసుల్లా సాగిలపడవద్దు - నిటారుగా నిలబడి కొట్లాడాలి
కాలువలు - కాన్నీళ్లు మాకా? పంటలు - పన్నీరు మీకా?
నేల తల్లి గుండె కోత మాకా? జల సిరులు మీకా?
సిగ్గు లేని పాలకులను నిగ్గదీసి అడుగుదాం!
సీతారామా ప్రాజెక్టులో ఇల్లందు వాటా ఎంతని? ఏదని?
ఇల్లందు అడవులను ఎడారి కానివ్వమని శపథం పూనుదాం
జెండాలు ఏజెండాలు పక్కనపెట్టి నేతలంతా ఏకమవ్వాలి
సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు బీళ్లకు మళ్ళించాలి
బొగ్గుట్ట పచ్చని వస్త్రం కావాలి
ఆదివాసీ పల్లెల్లో జల కళ రావాలి
పసిడి రాశుల - పూల వనం కావాలి
జింక పిల్లలు పరుగు పెట్టాలి
లేడి పిల్లలు చిందులెయ్యాలి
ఆదివాసీ హక్కులకు హామీ పడాలి
సావో రేవో సమరంలోనే తేల్చుకోవాలి
బొగ్గుట బతుకు చిత్రాన్ని నిలుపుకోవాలి

(సీతారామా ప్రాజెక్టు కాలువల క్రింద భూములు కోల్పోతున్న ఇల్లందు నియోజిక వర్గానికి నీళ్లివ్వకుండా నాగార్జునా సాగర్ ఆయకట్టుగా వున్నా పాలేరు రిజర్వాయర్ కు నీళ్లందించే పాలకుల కుట్రలను నిరసిస్తూ)



విశ్వ జంపాల, న్యాయవాది
విశ్వ సమాజం వ్యవస్థాపకులు
మొబైల్. 7793968907

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే టీఎన్జీవోస్ లక్ష్యం

**-రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్**
**-టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ**




**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**
టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా డైరీ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ టీఎన్జీవో భవన్ నందు జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని పాల్గొని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తుందని,ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కారమైతాయని అలాగే టిఎన్జిఓ సంఘం 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఉద్యోగుల మహాసభను హైదరాబాద్ లో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా పనిచేస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విదంగా పనిచేయాలని, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడడంలో,సమస్యలకు పరిష్కారం చూపడంలో ముందు వరుస లో ఉండే ఏకైక సంఘం మనది అని వారన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాం కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ముజీబ్ ల ద్వారానే పరిష్కారం అవుతాయని, డైరీ ఆవిష్కరణ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు,ముత్యాల సత్యనారాయణ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్,రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు లావుడియా హేమా నాయక్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గారావు, గద్దల రాజు,వెలిశాల రాజు, ఇంద్రసేనారెడ్డి, సిటీ అధ్యక్షులు శంకేశి రాజేష్,జిల్లా సహాయ కార్యదర్శి రజనీకాంత్, రామకృష్ణ, రఘు,గణేష్, చిరంజీవి,సతీష్,అర్జున్,మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్,జోసఫ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్ష లు యాకుబ్ నాయక్,రాజు, అశోక్, కో-ఆపరేటివ్ ఫోరం అధ్యక్షులు మనోహర్,వరంగల్ రూరల్ అధ్యక్షులు ఆనందరావు, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్,వర్ధన్నపేట యూనిట్ అధ్యక్షులు దేవేందర్,నెక్కొండ యూనిట్ అధ్యక్షులు శ్యాంసుందర్, రవీందర్,వంశి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం
# బీసీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

**-బీసీ సబ్ ప్లాన్ పై అసెంబ్లీలో ప్రభుత్వ విధానాన్ని ప్రకటించాలి**
**-బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్**



**హన్మకొండ ప్రతినిధి/ తరంగాలు**
రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతుందని, మొదటి బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి అందులోనూ రెండు శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గత బడ్జెట్ మీటింగ్ సమయంలో బీసీ గణంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారన్న వేణుగోపాల్ గౌడ్ బీసీల జనాభా 56 శాతం ఉన్నారని ప్రభుత్వం అధికారికంగా తేల్చిన నేపథ్యంలో జనాభా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ కు 50 వేల కోట్లు కేటాయించాలని, బీసీ, ఎంబీసీ,సంచార జాతుల కార్పొరేషన్లకు 5000 కోట్లు కేటాయించాలని,24 బీసీ కులాల ఫెడరేషన్లు కొనసాగుతున్నందున ప్రతి ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించాలన్నారు.అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 7000 కోట్లు,సంక్షేమ కాలేజీ హాస్టళ్లకు,బీసీ గురుకులాలకు సొంత భవనాలు కట్టించాలన్నారు.పూలే ఓవర్సీస్ విదేశీ విద్య నిధులను ఇప్పటివరకు విడుదల చేయలేదని,తక్షణమే పూలే విద్యా నిధికి ప్రతి సంవత్సరం 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ కులాల్లోని 80 కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఆదిలోనే నిలిచిపోయాయని,వాటి నిర్మాణానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు.రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా పై ఈనెల 16న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ మేధావులు,బీసీ సంఘాలు,కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి నిధులపై రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డిలకు నివేదికిస్తామన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం వితరణ





**గణపురం ,మార్చి 13 (తరంగాలు):**
మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మచ్చిక సమ్మక్క కుటుంబానికి మైలారం గ్రామానికి చెందిన బూర శివశంకర్ కుటుంబాలకు గురువారం కాంగ్రెస్ నాయకులు క్వింటాల్ బియ్యం అందజేశారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ మాజీ తాజా సర్పంచ్ మాధం మమత - సుధాకర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు కప్పల సంతోష్, వెంపటి సురేందర్,యూత్ నాయకులు బొచ్చు ప్రమోద్, మాధం పవన్, గుడ్డేటి సురేష్, ఇంజపెల్లి ప్రవీణ్, వేంపటి కిరణ్, ఇంజపెల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# 23 వార్డులో కామ దహన కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 13 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 23 వ వార్డు ఎన్జీవోస్ కాలనీలో కామ దహన సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారీనేని రఘు, పోలిశెట్టి సంపత్, కుమ్మరి కుంట్ల సత్యనారాయణ, జిన్నా రెడ్డి శ్రీనివాస్, తిప్పని రవి, తక్కలపల్లి శ్రీనివాస్, చిత్తలూరు సత్యనారాయణ, తాటిపాముల నాగార్జున, బ్రాహ్మణపల్లి శేఖర్, లాదినేని శ్రీధర్, సుంకు రాజేశ్వర్, శ్రీరంగం శ్రీనివాస్, ఎండి చాంద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిజినెస్

# మళ్లీ అమ్మకానికి ఎల్ఐసీ వాటా

**-3 శాతం వరకు విక్రయించే యోచనలో కేంద్రం**
**-రెండేండ్లలో 10 శాతం సేల్ లక్ష్యం**




ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో మరింత వాటాలను అమ్మేందుకు మోదీ సర్కారు సిద్ధమవుతున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26)లో మార్కెట్ పరిస్థితులనుబట్టి 2 నుంచి 3 శాతం వాటాలను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అంటే స్టాక్ మార్కెట్లు నష్టాల్లో నడిస్తే తక్కువగా, లాభాల్లో పరుగులు పెడితే ఎక్కువగా ఎల్ఐసీ నుంచి ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణలు ఉంటాయన్నమాట.

**2027కల్లా 10 శాతం..**

రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి పెద్దమొత్తంలో కాకుండా కొద్దికొద్దిగానైనా ఎక్కువసార్లు వాటాలను అమ్మకానికి పెట్టి వీలున్నంత గరిష్ఠంగా సొమ్ము చేసుకోవాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. ఇక 2027 మే 16కల్లా ఎల్ఐసీలో 10 శాతం వాటాను ఎట్టి పరిస్థితుల్లోనైనా అమ్మేయాలని కేంద్రం భావిస్తున్నది. స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ సెబీ మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ నిబంధనల్ని అందుకోవాలంటే ఇది తప్పనిసరి. 2022 మే నెలలో ఎల్ఐసీలో 3.5 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా కేంద్రం అమ్మేసిన విషయం తెలిసిందే. తద్వారా రూ.21,000 కోట్లను ఖజానాకు తరలించగా, దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎల్ఐసీ అడుగు పెట్టింది. అయితే మినిమం పబ్లిక్ షేర్‌హోల్డింగ్ రూల్స్‌ను కంపెనీ పాటించలేపోతున్నది. ఈ నేపథ్యంలోనే మూడేండ్ల గడువు లభించింది. ఇది 2027 మే 16తో ముగియనున్నది. ఈలోపు ఎల్ఐసీలో 10 శాతం ప్రభుత్వ వాటాలను అమ్మాలని చూస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ఏప్రిల్‌తో మొదలయ్యే ఏడాదిలో 3 శాతం మేర వాటాలను విక్రయించాలని చూస్తున్నారు.

# యూజర్లకు బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్..!
## ఈ ప్లాన్స్ వ్యాలిడిటీని పెంచిన ప్రభుత్వ టెలికాం సంస్థ..!




ప్రముఖ ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు 9కోట్లకుపైగా మొబైల్ యూజర్లు ఉన్నారు. వినియోగదారులందరికీ కోసం బీఎస్ఎన్ఎల్ హోలీ ధమాకా ఆఫర్‌ని ప్రకటించింది. ఈ ఆఫర్ కింద భారీగా రీచార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచింది. ఇది వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరం చేకూరనున్నది. ఈ ఆఫర్‌ను కంపెనీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. మార్చి నెలలో యూజర్ల కోసం మరింత ఆకర్షణీయమైన ఆఫర్‌లను తీసుకురావాలని బీఎస్ఎన్ఎల్ యోచిస్తున్నది. పండుగ సీజన్‌లో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించనున్నది. ఇటీవల బీఎస్ఎన్ఎల్ సరసమైన రీచార్జ్ ప్లాన్ ద్వారా ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి సవాల్ విసురుతున్నది.

**హోలీ ధమాకా ఆఫర్..**

బీఎస్ఎన్ఎల్ హోలీ సందర్భంగా యూజర్లకు రీచార్జ్ ప్లాన్స్ వాలిడిటీని పెంచింది. బీఎస్ఎన్ఎల్ రూ.2399 ప్రీపెయిడ్ ప్లాన్‌కు 30 రోజుల అదనంగా వ్యాలిడిటీని పెంచింది. గతంలో ఈ ప్లాన్ చెల్లుబాటు 395 రోజులు ఉండగా.. ప్రస్తుతం 425 రోజులకు పెంచింది. ఈ ప్లాన్‌లో భారత్ అంతటా అపరిమిత కాలింగ్ సౌకర్యం అందించనున్నది. అలాగే, ఢిల్లీ, ముంబయిలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో కూడా ఉచిత కాలింగ్ అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు ప్రతిరోజూ 2జీబీ హై స్పీడ్ డేటా, వంద ఉచిత ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. ఇది మొత్తం ప్లాన్ వ్యవధిలో మొత్తం 850 జీబీ డేటా అందుతుంది. దాంతో పాటు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ బీటీవీ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో కొన్ని ఓటీటీ యాప్‌ల యాక్సెస్ సైతం లభించనున్నది. బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్లను అందించడమే కాకుండా దాని నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను కూడా బలోపేతం చేస్తోంది. 2025 ప్రథమార్థంలో భారతదేశం అంతటా ఒక లక్ష కొత్త 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేయాలని కంపెనీ యోచిస్తోంది. గత సంవత్సరం బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 65వేల కంటే ఎక్కువ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. మిగతా టవర్లు రాబోయే నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. దాంతో వినియోగదారులకు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీని అందించనున్నాయి. బీఎస్ఎన్ఎల్ ఈ కొత్త ప్లాన్స్, నెట్‌వర్క్ విస్తరణ ప్రస్తుత కస్టమర్లకు ప్రయోజనకరంగా ఉండడంతో పోటీ యుగంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు పెద్ద ఇబ్బందికరంగా మారాయి. ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ సేవలను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు తక్కువ ధరకే.. అధిక నాణ్యత గల టెలికాం సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొంది.

# నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 74వేల పాయింట్లకు పడిపోయింది. ప్రధాన బెంచ్‌మార్క్ సూచీలన్నీ ప్రారంభంలోనే లాభాలను కోల్పోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 74,392.54 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 74,401.11 గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 73,770.59 పాయింట్లకు చేరింది. చివరకు 200.85 పాయింట్ల నష్టంతో 73,828.91 వద్ద ముగిసింది. నిఫ్టీ 73.30 తగ్గి.. 22,397.20 పాయింట్ల వద్ద స్థిరపడింది.దాదాపు 1,463 షేర్లు పెరగ్గా.. 2,348 షేర్లు పతనమైంది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్, ఇండస్ఇండ్ బ్యాంక్, హిందాల్కో ఇండస్ట్రీస్ నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా, ఎన్‌టీపీసీ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. రంగాల వారీగా చూస్తే ఆటో, ఐటీ, మెటల్, మీడియా, రియాల్టీ 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగాయి.



# ఫైనల్ మ్యాచ్ రికార్డ్ స్థాయి వ్యూవర్ షిప్




2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ రికార్డులు సృష్టించింది. రీసెంట్?గా జరిగిన ఫైనల్ భారత్- న్యూజిలాండ్ ఫైనల్? మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్ సంపాదించింది. ఈ మ్యాచ్?కు 90 కోట్లకుపైగా వ్యూస్ వచ్చాయి. ఏక కాలంలో 6.1 కోట్ల మంది వీక్షించారు. తాజాగా టోర్నీ మొత్తం వ్యూవర్?షిప్ వివరాలు బయటకు వచ్చాయి. ఈ టోర్నీకి ఏకంగా భారత్, చైనా జనాభా కంటే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఫిబ్రవరి 19న ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 09న దిగ్విజయంగా ముగిసింది. ప్రతీ మ్యాచ్? ఉత్కంఠ భరితంగా ఉండడం వల్ల టోర్నీకి భారీ స్థాయిలో ప్రేక్షకుల అదరణ దక్కింది. ఈ మ్యాచ్?లన్నింటినీ జియోస్టార్ లైవ్ స్ట్రీమింగ్ అందించింది. ఈ క్రమంలో టోర్నీ మొత్తానికి 540.3 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియోహాట్‌స్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తాజాగా వెల్లడించారు. అందులో 11వేల కోట్ల నిమిషాల వాచ్?టైమ్? నమోదైంది. కాగా, ఏక కాలంలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది వీక్షించారు. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారీ ప్రేక్షకాదరణ దక్కింది. కోట్ల మంది చూసే అవకాశం వచ్చింది. భారత్- ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా ఒక్క రోజులోనే అత్యధిక సబ్‌స్క్రిప్షన్లను సాధించాం' అని సబ్‌స్క్రిప్షన్ల గురించి? కిరణ్ వెల్లడించారు. హిందీ మాట్లాడే ప్రాంతాల నుంచే 38 శాతం లైవ్ స్ట్రీమింగ్ వ్యూస్ వచ్చినట్లు ఇంకో ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి భారీగా వ్యూస్ వచ్చాయి. తొలిసారి ఐసీసీ ఈవెంట్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసిన జియో హాట్‌స్టార్ 9 ప్రాంతీయ భాషల్లో కామెంటేటరీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

## స్పోర్ట్స్

# ఐపీఎల్‌లో ఆడేందుకు మిచెల్ మార్ష్‌కు గ్రీన్ సిగ్నల్..!

**కేవలం బ్యాట్స్‌మెన్‌గా లక్నో తరఫున బరిలోకి..!**




ఐపీఎల్-2025 సీజన్‌లో ఆడేందుకు ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ అనుమతి లభించింది. అయితే, కేవలం బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే ఆడనున్నాడు. ఈ సీజన్‌లో మిచెల్ మార్ష్ లక్నో సూపర్‌జెయింట్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఆడుతాడా? లేదా? అన్నది అనుమానాస్పదంగా ఉండగా.. నిపుణులతో చర్చించిన తర్వాత లక్నో జట్టు తరఫున ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లుగా ఓ నివేదిక పేర్కొంది. రీహాబిలిటేషన్, వైద్య పరీక్షల అనంతరం ఈ ఆల్‌రౌండర్‌కు షరతులతో కూడిన అనుమతి వచ్చింది. అతను బౌలింగ్ చేయొద్దని.. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వీపుపై ఎక్కువగా ఒత్తిడిపడకుండా చూసుకోవాలని స్పెషలిస్ట్ అడ్వైజ్ ఇచ్చాడు. ఈ క్రమంలో మిచెల్ మార్ష్ కేవలం లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే ఆడనున్నాడు. మార్ష్ చాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఈ ఆల్‌రౌండర్ లేకపోవడంతో ఆ లోటు కనిపించింది. గత కొంతకాలంగా పరిమిత ఓవర్ల క్రికెటర్‌లో మార్ష్ కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు. మార్ష్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇబ్బందుపడుతున్న నేపథ్యంలో భారత్‌తో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో తుది జట్టు నుంచి తప్పించారు. అతని స్థానంలో బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ జనవరిలో జరిగిన బిగ్ బాష్ లీగ్‌లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు. తాజాగా ఐపీఎల్‌లో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం



ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు. ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. స్టేడియాన్ని బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానాన్ని పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానణ్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.





# అనుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్?

## ఆఅ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా.
ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.



# రెండేండ్ల నిరీక్షణకు తెర..


## ఓటీటీలోకి వచ్చేసిన అఖిల్ ‘ఏజెంట్’

అక్కినేని అఖిల్ ప్రధాన పాత్రలో నటించిన ‘ఏజెంట్’ చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. హోలీ పండుగ కానుకగా మార్చి 14న స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించిన సోనిలివ్ ఒకరోజు ముందుగానే ఈ సినిమాను ఓటీటీలో విడుదల చేసింది. ప్రస్తుతం ఈ చిత్రం సోనీ లివ్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అఖిల్ కథానాయకుడిగా నటించిన ఈ సినిమాకు సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించగా.. సాక్షి వైద్య కథానాయికగా నటించింది. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటించారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం 2023 ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్ అందుకుంది. ఈ సినిమా ఇచ్చిన ఎఫెక్ట్‌కి సురేందర్ రెడ్డి, అఖిల్ ఇంకో సినిమాకు కూడా సంతకం చేయలేదంటే ఆ సినిమా డిజాస్టర్ ఎంత ఇంపాక్ట్ చూపించిందో అర్థం చేసుకోవచ్చు.గతంలో ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ప్రకటించినప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తూ వచ్చారు. ఇక గత రెండు ఏండ్లుగా ఊరిస్తున్న ఈ చిత్రం ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా చూద్దామనుకున్న మూవీ లవర్స్ ఆలస్యం చేయకుండా చూసేయండి మరి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రిక్కీ అలియాస్ రామకృష్ణకు (అఖిల్) స్పై అవ్వాలన్నదే జీవితాశయం. భారత గూఢచార సంస్థ ‘రా’లో చేరి దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో ఉంటాడు. అందుకోసం ‘రా’లో చేరేందుకు మూడుసార్లు పరీక్షలు రాసి విఫలమవుతాడు. అయితే ఎలాగైనా తాను ‘రా’ అధికారుల దృష్టిలో పడాలని ఎథికల్ హ్యాకింగ్‌కు పాల్పడతాడు. ‘రా’ అధిపతి డెవిల్ అలియాస్ మహదేవ్ (మమ్ముట్టి) కంప్యూటర్‌ను హ్యాక్ చేసి ఆయన మెప్పు పొందే ప్రయత్నాలు చేస్తాడు. అయితే అవి కూడా ఫలించకపోవడంతో రిక్కీ నిరాశకు గురవుతాడు. మరోవైపు ‘రా’ మాజీ ఏజెంట్ ధర్మ అలియాస్ గాడ్ (డినో మోరియా) సిండికేట్‌ను ఏర్పాటు చేసుకొని శత్రుదేశాల సహాయంతో ఇండియాను నాశనం చేయాలని చూస్తుంటాడు. గాడ్ కుట్రలను ఛేదించడానికి రిక్కీని రంగంలోకి దింపుతాడు మహదేవ్. గాడ్ పన్నాగాలకు రామకృష్ణ ఎలా అడ్డుకట్ట వేశాడు ? అసలు ‘రా’ మాజీ ఏజెంట్ అయిన గాడ్ దేశంపై ఎందుకు ద్వేషాన్ని పెంచుకున్నాడు? ఈ వ్యవహారంలో కేంద్రమంత్రి జయకిషన్ (సంపత్‌రాజ్) పాత్ర ఏమిటి? ఈ ఆపరేషన్‌ను పూర్తి చేసే క్రమంలో రామకృష్ణకు ఎదురైన సవాళ్లేమిటన్నదే మిగతా చిత్ర కథ..

# మాటల మర్మం ఏమిటో?



అచ్చ తెలుగందం శ్రీలీల బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తూ కార్తీక్ ఆర్యన్ సరసన ‘ఆషికీ-3’ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా దీపావళికి విడుదల కానుంది. అయితే అరంగేట్రం చిత్రంతోనే ఈ భామ బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. ఇటీవల కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీ పార్టీలో శ్రీలీల పాల్గొనడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా ‘ఐఫా’ వేడుకల్లో కార్తీక్ ఆర్యన్ తల్లి చేసిన వ్యాఖ్యలు డేటింగ్ వార్తలు నిజమనే భావన కలిగించేలా ఉన్నాయి.‘ఐఫా’ వేడుకలో పాల్గొన్న ఆమెను నిర్మాత కరణ్‌జోహార్ ‘మీకు కాబోయే కోడలు ఎలా ఉండాలనుంటున్నారు’ అని ప్రశ్నించారు. ఓ మంచి డాక్టర్ మా ఇంటి కోడలిగా రావాలన్నది మా అందరి అభిమతం అంటూ కార్తీర్ ఆర్యన్ తల్లి సమాధానమిచ్చింది. శ్రీలీల మెడిసిన్ చదివిన విషయం తెలిసిందే. దీంతో ఆమెను ఉద్దేశించే కార్తీక్ ఆర్యన్ తల్లి ఆ వ్యాఖ్యలు చేసిందని సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. ఆ మాటల వెనక మర్మమేమిటో తెలియాలంటే తారలిద్దరిలో ఎవరో ఎవరో స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు.




# ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?

## 21 సలార్ రీరిలిజ్...అప్పుడో బుక్ అయిపోయిన టికెట్స్

కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో ‘స్పిరిట్’.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న ‘ది రాజా సాబ్’ చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ‘స్పిరిట్’ సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్‌ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ‘సలార్’ సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ‘కల్కి 2898 ఏడీ’ సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com